

కులకచర్ల : సాల్వీడ్ గ్రామ పంచాయతీ దీప్లనాయక్‌తండాలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



తాండూరు: సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

నవాబుపేట: బంజారాలతో ఎమ్మెల్యే యాదయ్య

సేవాలాల్ జీవితం అందరికీ ఆదర్శం

- ఘనంగా జయంతి వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు
- ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని గిరిజన సంఘాల వినతి

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పరిగిలోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి నివాసంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరిపారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అధికారికంగా నిర్వహించేందుకు తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ నిర్ణయిం చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మాజీ మార్కెట్ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రవి, బంజారా సంఘం నాయకులు సేవ్యనాయక్, కమల్‌నా యక్, విజయ్‌నాయక్, స్వామ్యనాయక్, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సేవాలాల్ జీవితం అందరికి ఆదర్శమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని సేవాలాల్ విగ్రహానికి ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డితో పాటు గిరిజన నాయకులు పూలమాలలు వేశారు. అలాగే బషీరాబాద్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సేవాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నదన్నారు. గిరిజనుల పాలిటి దేవుడని అహింసా సిద్ధాం తానికి పునాదులు వేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్‌ని తెలిపారు. సేవాలాల్ జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారి కంగా నిర్వహిస్తుందని తెలిపారు. పరిగిలో 2కోట్లతో బంజారా భవన్‌ను నిర్మిస్తున్నామని కులకచర్ల మండల కేంద్రంలో 1000గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని అం దులో బంజారా భవన్ నిర్మిస్తామని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో ఎస్టీతండాలకు 20 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించడం జరిగిందని, ఎస్టీ సబ్‌ప్లాన్‌తో మురుగునీటి కాల్వ లను, సీసీ రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. నవాబుపేట మండలం కేశవపల్లి తండాలో సేవాలాల్ చిత్ర పటానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవా లాల్ మహారాజ్ అని వారి మార్గదర్శకాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమని ఆయన సేవలను కొనియాడారు. గిరిజనులు సేవాలాల్ మహారాజ్‌ను ఆరాధ్యదైవంగా కొలు చుకొంటారని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని పట్టణ శివారులోని సద్దినాంపు మిషన్ భగీరథ సంప్‌హౌస్ ప్రాంతం లోని బంజార భవన్‌లో పెద్ద ఎత్తున ఉత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా నియోజ కవర్గంలోని బొంరాస్‌పేట, మద్దూర్ మండలాల్లోని సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో బంజారు భవనాల నిర్మాణాలు జరిగాయని, ఇందులో భాగంగా కొడంగల్‌లో ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి బంజార భవన్, ఆలయ నిర్మాణానికి రూ.కోటి50లక్షలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు.

తాండూరు: వేడుకల్లో గిరిజన మహిళల ఉత్సాహం

కొడంగల్: బొంరాస్‌పేట మండలం బోరబండతాండాలో..



ధారూరు: మైలారం గ్రామంలో..

జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడంతో పాటు ఫిబ్రవరి 15 సేవాలాల్ జయంతి రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో బంజారా ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో, మరియమ్మ దేవత దేవాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కులకచర్ల మండల పరిధిలోని దీప్లనాయక్‌తం డాలో సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని గ్రామ గ్రామాన లంబాడీలు

మర్పల్లి: గిరిజన నాయకుల ర్యాలీ

కొడంగల్: సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

పరిగి: సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో మాజీ ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ తదితరులు

వికారాబాద్: కొటాలాగూడ గ్రామంలో సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్న గిరిజన భక్తులు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



బీఆర్ఎస్ పలుమామిడి గ్రామ నూతన కమిటీ సభ్యులు

నవాబుపేట, ఫిబ్రవరి15: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షుడు అంతమోళ్ల దయాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.. పులు మామిడి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎస్. రాఘవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అమృత్‌రెడ్డి, డి. సురేశ్, ఉపాధ్యక్షులుగా యు. అమ రేందర్, ఎండి ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా చిన్నోళ్ల రవీందర్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా మణిందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎల్. సాయికుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎండి షాబాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అనంతయ్య, బీసీ సెల్ అధ్యక్షు లుగా జి. లక్ష్మయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి. అప్రోజ్ ఖాన్, రైతు విభాగం అధ్యక్షుడిగా ఊరడి ఖేఖర్ ఎంపికయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందని బీఆర్ఎస్ ఎంత బలంగా దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య సలహాదారు మందుల విజయ్‌కుమార్, సీనియర్ నేతలు పర్మరెడ్డి, బుచ్చిరెడ్డి, మాణిక్‌రెడ్డి, శాంతి కుమార్, విద్యార్థి విభాగం అనిల్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు కళాకారుల సాయం

కులకచర్ల, ఫిబ్రవరి 15 : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన కుమ్మరి ముత్యా లప్పకు చెందిన గుడిసెకు నిప్పంటుకొని కాలిపోగా అందులో ఉన్న సామగ్రి అంతా అగ్నికి ఆహుతైంది. దీంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి పరిగి కళాకారుల బృందం తరపున నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. సహాయం అందించిన వారిలో కావలి శ్రీశైలం, గూడూరు సత్యం, గట్టుపల్లి రవి, అల్లాపూర్‌తండా శంకర్, దుద్యాల్ శ్రీను, ఈర్లపల్లి రమేశ్, గోవిం దాపూర్ రాజేందర్ యాదవ్, ఖుదావంద్‌పూర్ ఎర్రోళ్ల బాల్‌రాజ్, మైలారం శ్రవణ్ తదితరులు ఉన్నారు

బషీరాబాద్ ఎంఈవోగా రాములు

బషీరాబాద్, ఫిబ్రవరి 15 : మండల నూతన విద్యాధికారిగా దూస రాములు నియమితులయ్యారు. ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ విధులు నిర్వహించిన విద్యాధి కారి సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ చేయడంతో ఎంఈవో పోస్టు ఖాళీ అయింది. మంతటి పాఠశాలకు చెందిన జీహెచ్ఎం రాములును ఎంఈవోగా నియ మించింది. రాములు నియమకం పట్ల పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శి నర్సింహారెడ్డి, రవీందర్ ఉపాధ్యాయుల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

ధారూరు ఎస్ఐ సస్పెన్షన్ : ఐజీ

ధారూరు, ఫిబ్రవరి 15: ఈ నెల 11న ఏసీబీ దాడిలో పట్టుబడిన ధారూరు ఎస్ఐ పి.వేణుగోపాల్‌గౌడ్‌ను శనివారం హైదరాబాద్ మల్టీజోన్-2 ఐజీ వి. సత్యనారాయణ సస్పెండ్ చేశారు. ఈ నెల 11న మంగళవారం ధారూరు మండలంలో ఏసీబీ అధికారులు ధాడులు చేయగా ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, డ్రైవర్ రూ.30 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద రూ.30వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కగా అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు.

ట్రాన్స్‌ఫార్మర్‌పై నుంచి పడి ఎలక్ట్రీషియన్ మృతి

కొత్తూరు, ఫిబ్రవరి 15 : ట్రాన్స్‌ఫార్మర్‌పై నుంచి పడి ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందిన ఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక స్టీల్ పరిశ్రమలో జరిగింది. సీఐ నరసింహారావు తెలి పిన వివరాలు.. ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రీతంకుమార్ (19) 45 రోజుల క్రితం కొత్తూరుకు వచ్చి న్యూ భరత్‌నగర్‌లో నివాసం ఉంటూ వినాయక స్టీల్ పరిశ్రమలో ఎలక్ట్రీషియన్ పని చేస్తున్నాడు. శనివారం ఉదయం 11.40 గంటల ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై నుంచి ప్రమాద వశాత్తు కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. డాక్టర్ ప్రీతంకుమార్ పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించాడు. మృతుడి తండ్రి విద్యాధర బెహర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు

పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అప్పగింత

పెద్దేముల్, ఫిబ్రవరి 15 : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సీఈఐ ఆర్ టెక్నాలజీ ద్వారా బాధితులకు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి ఫోన్‌లను అప్ప గించారు. గత 4, 5 నెలల క్రితం మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్నా మని బాధితుల నుంచి ఫిర్యాదులు రాగా ఆ ఫిర్యాదులను పరిశీలించి సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి బాధితులకు అప్పగించారు. రమేశ్ (పెద్దేముల్), వై. రమేశ్ (మంబాపూర్), ఎం. శ్రీనివాస్ (బు ద్దారం), టి. శ్రీనివాస్ (ఎక్మాయి), ఎండి. వలీ (పెద్దేముల్) , కల్వ రవి (గాజీపూర్), హెచ్. హన్మంతు (హన్మపూర్), కృష్ణ (తాం డూరు) లకు ఫోన్‌లను అప్పగించారు.

బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా నవీన్

పెద్దేముల్, ఫిబ్రవరి 15 : వివిధ ఉద్యమాలలో పని చేసి విద్యార్థి నేతగా ఉన్న బంగారు నవీన్ పెద్దేముల్ మండల బీసీ యువజన సం ఘం అధ్యక్షుడిగా నియమించినట్లు బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ శుకుర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేగోండి శ్రావణ్ కుమార్, లెక్చరర్ మహేందర్, బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు యాలటి శ్రీనివాస్, అరుణ్ రాజ్, శివకుమార్, కేశ వులు, బలరాం, వెంకట్, మొగులప్ప, నర్సింహులు రమేశ్, సాయిలు, అనిల్, లక్ష్మప్ప పాల్గొన్నారు.

పోదాంపద పోలేపల్లి జాతర

20వ తేదీ నుంచి 24 వరకు నాలుగు రోజులపాటు ఉత్సవాలు

ఎల్లమ్మ దేవాలయం (ఇన్‌సెట్లో) ఎల్లమ దేవత

కొడంగల్, ఫిబ్రవరి 15: దుద్యాల మండలం పోలేపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి 24 వరకు జరుగుతాయి. గురువారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామంలోని ఎల్లమ్మ గుడి నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, ఏడు తలల నాగపడగ రెండిం టిని పల్లకీలో ఉంచి బ్యాండు మేళాలు, మంగళ వాయిద్యాలు, కొమ్ము వాయిద్యాలు, బాణ సంచా వెలుగుల మధ్య ఊరేగింపుగా ప్రధాన దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువస్తారు. ఈ ఊరేగింపు శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల వరకు కొనసాగుతుంది. జాతరలో ప్రధాన ఘట్టమైన ''సిడె'' కార్యక్రమం 21వ తేదీ శుక్రవారం జరుగుతుంది. సాయంత్రం నాలుగు గంటలకు గ్రామం నుంచి బోనంతో ఊరేగింపుగా అమ్మవారికి నైవేద్యం సమర్పిం చిన తరువాత ఉత్సవ విగ్రహాన్ని, నాగపడగను, జల్ది కుండను, గవ్వల గురిగిని దేవాలయం సమీపంలోని బావిలో గంగపూజ చేయించి స్నానం చేయించి జల్ది కుండలో నీళ్లు తీసుకుని గుడికి వస్తారు. ఆ తరువాతనే సిడె కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథానికి పొడవైన కట్టెకు చివరన ఏర్పాటు చేసిన తొట్లెలో ఉంచి గుడి చుట్టూ ప్రదక్షిణ చేయిస్తారు. రథం గుడి చుట్టూ తిరిగే సమయంలో భక్తులు పసుపు, వేపాకు, గవ్వల మిశ్రమాన్ని(దీనిని బండారు అని పిలుస్తారు) అమ్మవారి విగ్రహం పైకి చల్లుతారు. ఇలా విసరగా కిందపడిన గవ్వలను భక్తులు ఇంటికి తీసుకుపోవడానికి పోటీలు పడుతుంటారు. మహారాష్ట్రలోని షోలాపూర్, గుజరాత్‌లోని అహ్మదాబాద్, సూరత్‌ల నుండే కాకుండా మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాదు, కర్నాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. శుక్రవారం రోజు రథోత్సవానికి ముందు జరిగే జల్ది ఉత్సవం, బోనాల ఊరేగింపుకు కూడా భక్తులు ఇసుక వేస్తే రాలనంతగా హాజరవుతారు. 22వ తేదీ శని వారం సాయంత్రం తేరు లాగడం కార్యక్రమం కూడా ఘనంగా జరుగుతుంది. 24వ తేదీ సోమవారం ప్రత్యేక పూజలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి.

పూర్తి స్థాయిలో వైద్యసేవలు..

కొడంగల్, ఫిబ్రవరి 15: ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంరంభం కానున్న పోలే పల్లి ఎల్ల మ్మతల్లి జాతర ఉత్సవాల్లో భక్తులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు డీప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డా.రవీంద్రయాదవ్ తెలి పారు. శని వారం దుద్యాల మండలంలోని హకీంపేట గ్రామ పట్టణ దవఖానాను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా సిబ్బందికి జాతర ఉత్సవాల్లో చేపట్టాల్సిన విధులు, తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలను అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జాతర స్థలంలో మొత్తంగా 6 వైద్య టీంలతో 6 శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు, ప్రతి పార్కింగ్ ఏరియాలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వైద్య శిబిరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరం మేరకు పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. జాతర కొనసాగిన రోజులు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, భక్తులకు ఎటు వంటి వైద్య సేవలు కల్పించాల్సి వచ్చిన వెంటనే స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలన చట్టాన్ని
పటిష్టంగా అమలు చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, జడ్జీ శీతల్

వికారాబాద్, ఫిబ్రవరి 15: వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, జడ్జీ శీతల్ తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా దివ్య దిశ సంస్థ సమక్షంలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటికీ మన జిల్లాలో వెట్టి చాకిరీ కొనసాగుతున్నదని, వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టం గురించి ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. బాండెడ్ లేబర్ (మానవ అక్రమ రవాణా) దినోత్సవంగా నిర్వహించ డం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మికు లు గుర్తించి వారిని హింస కు దోపిడీ కి గురికాకుండా స్వేచ్ఛగా గౌరవం గా జీవించడం కోసం మనందరం రక్షణ కల్పిం చాలని తెలిపారు. అనంతరం వెట్టిచాకిరి వ్యవస్థను నిర్మూలిద్దాం అనే పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో దివ్య దిశ సంస్థ సిబ్బంది దీపక్ , నాగరాజు పాల్గొన్నారు.

పనుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

వికారాబాద్, ఫిబ్రవరి 15 : జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ప్రతి పనిని పక్కాగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని డీఆర్ డీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం వికారాబాద్ మండలం స్త్రీ శక్తి భవనం వద్ద మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత, సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. వికారాబాద్ మండల పరిధిలోని 21 గ్రామ పంచాయ తీలకు సంబంధించిన ఎన్ఆర్ఈజీఎస్ పనుల వివరాలను పరిశీలిం చారు. అనంతరం చేసిన పనులకు బిల్లులలో అవకతవకలు ఉండ టంతో డీఆర్‌డీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు,సిబ్బందిపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులకు రికార్డులు, రిజిస్టర్‌ను సక్రమంగా లేవని మండిపడ్డారు. పనులు చేసే ముందు ఒక ఫొటో.. చేసిన తరువాత మరో ఫొటోను రికార్డ్ చేయాలని ఆదే శించారు. మండలంలో అవకతవకలు జరుగడంపై మండిపడ్డారు. అసలు, పెనాల్టీ మొత్తం కలిపి దాదాపు రూ.64వేలు కట్టాలని తెలి పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, ఆయా మండలాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యాలాల, ఫిబ్రవరి15: యాలాల మండల నూతన విద్యాధికారిగా రమేశ్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. జుంటుపల్లి జీహెచ్ఎం పీఆర్‌టీయూ సీనియర్ నాయకులుగా పనిచేసిన రమేశ్ పదోన్నతి పొంది విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. శనివారం మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు కృష్ణారెడ్డి , జనరల్ సెక్రటరీ రాములు ఇతర నాయకులు రమేశ్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

దళితులపై దాడులు సిగ్గు చేటు..

మంచాల, ఫిబ్రవరి 15 : తమిళనాడులోని శివగంగా జిల్లాకు చెందిన అయ్యప్పస్వామి డిగ్రీ చదువుతున్న దళిత విద్యార్థిపై అగ్రకులాలకు చెందిన వారు దాడి చేసి చేతులు నరకడం సిగ్గుచేటని మాదిగ జేఏసీ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. శనివారం మంచాలలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో అగ్రవర్ణ కులాలకు చెందిన వారు దళితులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు పల్నాటి యాదయ్య, ఏర్పుల శ్రీను, సడివేల కుమార్, పల్నాటి శ్రీనివాస్, కొండిగారి బుచ్చిరాములు, మహేందర్, భిక్షపతి, గ్యార కిషన్, శివరాల పాండు, పంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు భూదాన్ బాధితుల వినతి

నందిగామ, ఫిబ్రవరి15: నందిగామ గ్రామానికి చెందిన భూదాన్ భూమి బాధితులు శనివారం కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. తమకు 1975లో భూదాన్ బోర్డు ఇచ్చిన భూములను తమకు పట్టాలు చేయకుండా అధికారులు భూస్వాములకు పట్టాలు చేశారని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సీపీఐ నాయకులు రవీంద్రచారి, పానుగంటి పర్వతాలు, రామస్వామి, శేఖర్‌రెడ్డి బాధితులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి ధర్మభిక్షం : పల్లా వెంకట్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 15 : భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) పక్షాన పేద ప్రజలకు సేవలందించిన నిజమైన ప్రజల మనిషి మాజీ పార్లమెంట్ సభ్యుడు బొమ్మగాని ధర్మభిక్షమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ధర్మభిక్షం 103వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు ఉజిని రత్నాకర్‌రావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బతి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు అజ్మీర హరిసింగ్‌నాయక్, నాయకులు కేతరాజు నర్సింహ, మండల పార్టీ నాయకులు దాసరి ప్రసాద్, యాదగిరి, చందన, రవి రమేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.